


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర
# రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAMUDHRA
RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | బుధవారం | 03.06.2026 | సంపుటి: 3 | సంచిక: 121 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | WEDNESDAY | 03.06.2026 | VOLUME : 3 | ISSUE : 121 | PAGES: 8 | COST: 2/- |

విలేకరులు కావలెను
'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9182 474 575

## తెలంగాణ రైజింగ్-2047.. ప్రపంచానికి గేట్‌వేగా తెలంగాణ



- ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి భవిష్యత్ దిశానిర్దేశం
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- రైతు, మహిళ, యువత సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం
- సామాజిక న్యాయం, ఉద్యోగాల భర్తీపై ప్రత్యేక దృష్టి
- అభివృద్ధి–సంక్షేమంతో తెలంగాణకు కొత్త గుర్తింపు

**హైదరాబాద్, జూన్ 2(రాజముద్ర న్యూస్):** తెలంగాణను ప్రపంచ స్థాయి ఆర్థిక, పారిశ్రామిక, సేవారంగ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, "తెలంగాణ రైజింగ్-2047" విజన్ ద్వారా రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించామని తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించిన సీఎం, వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ప్రభుత్వ బాధ్యత అని

మిగతా 2వ పేజీలో..



## పుష్కర తెలంగాణ.. ముష్కరుల తెలంగాణగా మారింది: కేటీఆర్

- రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు
- తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్రను గుర్తు చేసిన కేటీఆర్
- అభివృద్ధి రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నారని ఆరోపణ
- గ్యారంటీల పాలనతో వ్యవస్థలు దెబ్బతింటున్నాయని వ్యాఖ్య
- 2028లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్న ధీమా

3



## తెలంగాణ మీ అయ్య జాగీరా..?: పవన్ కల్యాణ్

- తెలంగాణ ప్రజల సమస్యలపై మాట్లాడే హక్కు జనసేనకు ఉంది
- బెదిరింపులకు భయపడే వ్యక్తిని కాదన్న పవన్
- భూకబ్జా ఆరోపణలపై విచారణకు సిద్ధమని సవాల్
- తెలంగాణలో జనసేనను మరింత బలోపేతం చేస్తామని వెల్లడి

**హైదరాబాద్, జూన్ 2 (రాజముద్ర న్యూస్):** తెలంగాణలో ప్రజల సమస్యలపై స్పందించడం జనసేన పార్టీ బాధ్యత అని ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తెలంగాణ ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని, ప్రజా సమస్యలపై మాట్లాడే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి

మిగతా 2వ పేజీలో..



## అవును మా అయ్యా జాగిరే: పొన్నం ప్రభాకర్

- పవన్ కళ్యాణ్‌పై మంత్రి ఘాటు విమర్శలు
- గద్దర్‌పై పవన్ వ్యాఖ్యలు బాధాకరం
- తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిస్తే ఊరుకోమని హెచ్చరిక
- పెయిడ్ ఆర్టిస్ట్‌లా వ్యవహరిస్తున్నారని ఆరోపణ
- బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

2




## జర్నలిస్టులకు ఇళ్లు.. ఆరోగ్యశ్రీకి నెలకు రూ.150 కోట్లు

- మీడియా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 10 వేల కొత్త బెడ్‌లు
- రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగిస్తామం
- 2028 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రత్యర్థులే లేరు: భట్టి
- ధాన్యం కొనుగోళ్లపై బీజేపీపై విమర్శలు

**ఖమ్మం, జూన్ 2 (రాజముద్ర న్యూస్):** తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల కేటాయింపు అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని చెప్పారు. ఈ సమస్య పరిష్కారం

మిగతా 2వ పేజీలో..



## ఈవేలంతో రూ.202 కోట్ల ఆదా

- మొక్కజొన్న విక్రయాల్లో మార్క్‌ఫెడ్‌కు భారీ లాభం
- కొత్త విధానంతో రాష్ట్ర ఖజానాకు అదనపు ఆదా
- 3.80 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వల విక్రయం పూర్తి
- గోదాములు ఖాళీ చేసి యాసంగి పంటలకు సిద్ధం



**హైదరాబాద్, జూన్ 2 (రాజముద్ర న్యూస్):** మార్క్‌ఫెడ్ ద్వారా నిల్వ ఉన్న మొక్కజొన్నను వినూత్న ఈవేలం విధానంలో విక్రయించడం వల్ల రాష్ట్ర ఖజానాకు రూ.202.56 కోట్ల మేర ప్రయోజనం చేకూరిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వానాకాలం సీజన్‌లో సేకరించిన 3,80,187 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న నిల్వలను కొత్త విధానంలో విక్రయించడం


మిగతా 3వ పేజీలో..

## తెలంగాణ బాగుపడాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి

- కాళేశ్వరం అంశంపై సీఎం వ్యాఖ్యలపై విమర్శలు
- కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనుకబడుతోందని ఆరోపణ
- తెలంగాణ ఏర్పాటులో బీజేపీ పాత్ర కీలకమని వ్యాఖ్య
- గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- కేంద్ర నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్న బండి



3



## నైరుతి రాక ఆలస్యం


- కేరళ తీరాన్ని తాకి మందగించిన రుతుపవనాల కదలికలు

3

## ఓటరు జాబితా ప్రక్షాళన వేగం

- ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశాలు
- రాజకీయ పార్టీలతో సమన్వయం పెంచాలని సూచన

3



## కొలువుల జాతర షురూ

- 290 ఇంజనీరింగ్ పోస్టులకు TGPSC నోటిఫికేషన్లు

2



## 91 మంది ఖైదీలకు క్షమాభిక్ష

- రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా

**తెలంగాణ బ్యూరో (రాజముద్ర న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం 91 మంది

మిగతా 2వ పేజీలో..

# తెలంగాణ మీ అయ్య జాగీరా..?: పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

ఉంటుందని అన్నారు.
హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ ఆవిర్భావం హైదరాబాద్‌లోనే జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణలో పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు ఉన్నందున రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై స్పందించడం సహజమేనన్నారు. తెలంగాణపై తమకు ఇప్పుడే ఆసక్తి కలగలేదని, మొదటి నుంచి రాష్ట్ర ప్రజలతో అనుబంధం కొనసాగుతోందని చెప్పారు.
తాను తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నానని పవన్ తెలిపారు. ఆదిలాబాద్ సహా పలు జిల్లాల్లో తిరిగిన అనుభవం తనకు ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం విమర్శలు చేస్తున్న కొందరు నాయకులు అప్పట్లో ఆ ప్రాంతాల గురించి పట్టించుకోలేదని వ్యాఖ్యానించారు.
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును తాను వ్యతిరేకించలేదని, రాష్ట్ర విభజన జరిగిన విధానంపై మాత్రమే తనకు అభ్యంతరాలు ఉన్నాయని పవన్ స్పష్టం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవని, రెండు రాష్ట్రాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి ముందుకు సాగాలని అన్నారు.
తనపై వస్తున్న విమర్శలు, హెచ్చరికలను ప్రస్తావిస్తూ, బెదిరింపులకు తాను భయపడే వ్యక్తిని కాదన్నారు. ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తిగా ఎలాంటి ఒత్తిళ్లనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటానని చెప్పారు. భూకబ్జాలకు సంబంధించిన ఆరోపణలపై స్పందిస్తూ, తనపై వచ్చిన ప్రతి ఆరోపణను విచారించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ భూములు లేదా చెరువులను ఆక్రమించినట్లు నిరూపితమైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని సవాల్ విసిరారు. గద్దర్ గురించి మాట్లాడుతూ, ఆయనకు అవసరమైన సమయంలో తాను సహాయం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గద్దర్ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న సమయంలో తనవంతు సహకారం అందించానని తెలిపారు.
తెలంగాణలో జనసేన పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరిస్తామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో జనసేన క్రియాశీలక పాత్ర పోషిస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజా సమస్యలపై స్వరం వినిపిస్తానని వెల్లడించారు. తెలంగాణ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

# తెలంగాణ రైజింగ్-2047..
# ప్రపంచానికి గేట్‌వేగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని హక్కుగా కాకుండా బాధ్యతగా భావిస్తూ ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు.
వ్యవసాయ రంగాన్ని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదిగా అభివర్ణించిన రేవంత్ రెడ్డి, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు భారీ స్థాయిలో రుణమాఫీ అమలు చేశామని, రైతు భరోసా ద్వారా నేరుగా ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.
మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల బలోపేతం, సున్నా వడ్డీ రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్ వంటి పథకాల ద్వారా మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.
యువతకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ భారీ స్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపట్టామని సీఎం తెలిపారు. వివిధ పోటీ పరీక్షల ద్వారా వేలాది ఖాళీలను భర్తీ చేశామని, మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.



విద్యా రంగంలో నాణ్యత పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయాలు, ఆధునిక విద్యా కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు.
పేదలకు గృహ వసతి కల్పనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సామాజిక న్యాయాన్ని బలోపేతం చేసే చర్యల్లో భాగంగా కుల గణన సర్వే నిర్వహించడంతో పాటు బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ ఉపవర్గీకరణ అంశాల్లో కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు.
ఆరోగ్య రంగంలో భారీ పెట్టుబడులు పెట్టి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని సీఎం చెప్పారు. కొత్త మెడికల్ కాలేజీలు, ఆసుపత్రుల నిర్మాణం, ఆరోగ్యశ్రీ పరిధి విస్తరణ వంటి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.
భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలను వివరిస్తూ, తెలంగాణను మూడు ప్రధాన అభివృద్ధి మండలాలుగా రూపొందించే ప్రణాళికను సీఎం వెల్లడించారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి సేవారంగ కేంద్రంగా, రింగ్ రోడ్ల మధ్య ప్రాంతాన్ని తయారీ పరిశ్రమల హబ్‌గా, మిగతా జిల్లాలను వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు.
2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణను దేశానికే కాకుండా ప్రపంచానికి గేట్‌వేగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ ప్రయాణంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పిలుపునిచ్చారు.

# అవును మా అయ్యా జాగిరే: పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జూన్ 2:**
జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేసిన వ్యాఖ్యలపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని అవమానించేలా చేసిన వ్యాఖ్యలు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తాయని విమర్శించారు.
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు పోరాడారని, అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని మంత్రి గుర్తు చేశారు. అలాంటి ఉద్యమ చరిత్రను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అమరవీరుల కుటుంబాల సంక్షేమం గురించి పవన్ కళ్యాణ్ ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు.
ఉద్యమ కవి, ప్రజాగాయకుడు గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను ఎవరూ తక్కువ చేసి చూడలేరన్నారు. గద్దర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, వాటిపై పవన్ కళ్యాణ్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.
కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రస్తావించిన మంత్రి, ప్రజల సొమ్ముతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వ్యక్తిగత ఆస్తులుగా చిత్రీకరించడం సరికాదన్నారు. తెలంగాణ అభివృద్ధిపై అనవసర వ్యాఖ్యలు చేయడం కంటే వాస్తవాలను గుర్తించాలని సూచించారు. తెలంగాణకు వచ్చిన అతిథిగా పవన్ కళ్యాణ్‌కు గౌరవం ఇచ్చామని, అయితే రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ప్రజలు సహించరని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తెలంగాణలో ఎవరు వచ్చినా స్వాగతమే కానీ రాష్ట్ర అస్తిత్వాన్ని కించపరిచే ప్రయత్నాలను అంగీకరించబోమన్నారు. పవన్ కళ్యాణ్ ఒక పెయిడ్ ఆర్టిసట్‌లా వ్యవహరిస్తున్నారని ఆరోపించిన మంత్రి, ఆయన రాజకీయ వ్యాఖ్యల వెనుక ఎవరి స్క్రిప్ట్ ఉందో ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమం, గద్దర్ వంటి వ్యక్తుల గురించి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని మరోసారి డిమాండ్ చేశారు.

# కొలువుల జాతర షురూ

- 290 ఇంజినీరింగ్ పోస్టులకు TGPSC నోటిఫికేషన్లు
- ఆర్‌అండ్‌బీ శాఖలో 271 AEE ఖాళీలు
- కాలుష్య నియంత్రణ మండలిలో 19 పోస్టులు
- జూన్ 6 నుంచి దరఖాస్తుల స్వీకరణ
- నిరుద్యోగ ఇంజినీర్లకు భారీ అవకాశం




**హైదరాబాద్, జూన్ 2:**
తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఇంజినీరింగ్ అభ్యర్థులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC) శుభవార్త అందించింది. రాష్ట్రంలోని పలు శాఖల్లో ఖాళీగా ఉన్న 290 ఇంజినీరింగ్ పోస్టుల భర్తీకి మూడు వేర్వేరు నోటిఫికేషన్లు విడుదల చేసింది.
ఈ నియామకాల్లో అత్యధిక పోస్టులు రోడ్లు, భవనాల శాఖలో ఉన్నాయి. సివిల్ విభాగంలో 222 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (AEE) పోస్టులు, ఎలక్ట్రికల్ విభాగంలో 49 AEE పోస్టులను భర్తీ చేయనున్నారు. దీంతో ఆర్‌అండ్‌బీ శాఖలో మొత్తం 271 ఖాళీలను భర్తీ చేసే అవకాశం కల్పించారు.
అదే సమయంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిలో 19 అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి కూడా ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ మూడు నోటిఫికేషన్లతో కలిపి మొత్తం 290 ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు.
అభ్యర్థుల వయస్సు ఈ ఏడాది జూలై 1 నాటికి 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి.
ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియను విడతలవారీగా నిర్వహించనున్నారు. సివిల్ AEE పోస్టులకు జూన్ 6 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమై జూలై 13 వరకు కొనసాగుతుంది. ఎలక్ట్రికల్ AEE పోస్టులకు జూన్ 8 నుంచి జూలై 15 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. కాలుష్య నియంత్రణ మండలిలోని అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు జూన్ 10 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమై జూలై 17తో ముగుస్తుంది.
అర్హత కలిగిన అభ్యర్థులు TGPSC అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. విద్యార్హతలు, పరీక్షా విధానం, సిలబస్, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను నోటిఫికేషన్లలో పరిశీలించాలని కమిషన్ సూచించింది.
ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తున్న నేపథ్యంలో విడుదలైన ఈ నోటిఫికేషన్లు ఇంజినీరింగ్ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు కీలక అవకాశంగా మారనున్నాయి.



# నైరుతి రాక ఆలస్యం

**తెలంగాణ బ్యూరో, జూన్ 2 :**
దేశంలో నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యం కానుంది. కేరళ తీరాన్ని తాకడంలో రుతుపవనాల కదలికలు మందగించడమే అందుకు కారణమని తెలుస్తోంది. భారత వాతావరణ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం జూన్ ప్రారంభంలోనే దేశంలోకి ప్రవేశించాల్సిన రుతుపవనాలు మరో 3 నుంచి 4 రోజులు ఆలస్యంగా వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. తాజాగా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జూన్ 5, 6 తేదీల్లో నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సాధారణంగా ఈ నెల ఒకటో తేది నాటికే కేరళను తాకాల్సిన ఈ రుతుపవనాలు, ఈసారి కదలికలు మందగించడంతో ఆలస్యంగా రానున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న అసాధారణ వాతావరణ మార్పులు, వెస్ట్రన్ డిస్ట్రబెన్స్ నైరుతి రుతుపవనాల రాకకు అడ్డంకిగా మారినట్లు నిపుణులు పేర్కొన్నారు. ఆ వెస్ట్రన్ డిస్ట్రబెన్స్ ప్రభావం పూర్తిగా తొలగిపోతే గానీ రుతుపవనాల కదలికలు వేగవంతం కదలవని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు రుతుపవనాల రాక ఆలస్యం కానుండటంతో దేశంలోని, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోని రైతాంగంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఖరీఫ్ సీజన్ పనుల కోసం వర్షాలపైనే ఆధారపడే రైతులు.. విత్తనాలు వేసే సమయం దాటిపోతుండటంతో ఆకాశం వైపునకు చూస్తున్నారు.



# 91 మంది ఖైదీలకు క్షమాభిక్ష

మొదటిపేజీ తరువాయి

ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేసిందని జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా వెల్లడించారు. ఆ ఖైదీలు మంగళవారం జైళ్ల నుంచి విడుదలయ్యారని తెలిపారు. విడుదలవుతున్న ఖైదీలు సమాజంలో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని, మళ్లీ జైలు బాట పట్టకుండా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆమె సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. విడుదల అవుతున్న వారిలో 85 మంది పురుషులు, ఆరుగురు మహిళలు ఉన్నారు. వీరిలో 38 మంది జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకుల్లో పనిచేయడానికి ఆసక్తి చూపినట్లు డీజీ తెలిపారు. వారికి మంగళవారం నియామక పత్రాలు అందజేసినట్లు చెప్పారు. మిగిలిన 53 మంది వ్యవసాయం, స్వయం ఉపాధి రంగాల్లో స్థిరపడాలని నిర్ణయించుకున్నారని, వారికి కూడా అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించారు. విడుదల అవుతున్న మహిళా ఖైదీల్లో నలుగురికి కుట్టు మిషన్లు అందజేసి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. విడుదల పొందిన వారు బాధ్యతాయుతంగా జీవించి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటే.. జైళ్ల శాఖ చేసిన కృషి ఫలించినట్లవుతుందని సౌమ్యా మిశ్రా పేర్కొన్నారు. గత ఏడాది కొత్త ప్రభుత్వం 213 మంది ఖైదీల విడుదలకు అనుమతి ఇవ్వగా, ఈసారి మరో 91 మందికి క్షమాభిక్ష మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ప్రత్యేక జీవో జారీ చేసిన ప్రభుత్వం, అర్హులైన ఖైదీలకు ఏడాదిలో మూడు సార్లు క్షమాభిక్ష ఆధారంగా విడుదల అవకాశాలు కల్పించే విధానాన్ని అమలు చేస్తోందని వెల్లడించారు.




# మంగ్లీపై సోషల్ మీడియాలో కొత్త వివాదం

**హైదరాబాద్, జూన్ 2:**
జానపద గాయని మంగ్లీ మరోసారి సోషల్ మీడియాలో విమర్శల కేంద్రంగా మారారు. గతంలో నిర్వహించిన ఓ సాంస్కృతిక కార్యక్రమంలో ఆమె పాడిన 'బండెనుక బండి గట్టి.. పదహారు బండ్లు గట్టి' పాటకు సంబంధించిన వీడియో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మళ్లీ వైరల్ అవుతోంది.
తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో ప్రత్యేక స్థానం పొందిన ఈ పాటను గూడ అంజయ్య రచించారు. నిజాం పాలన, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ గీతాన్ని ప్రదర్శించిన తీరుపై కొందరు నెటిజన్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పాటలోని భావోద్వేగం, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోకుండా వినోదాత్మక శైలిలో ప్రదర్శించారని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా వేదికపై చేసిన నృత్య ప్రదర్శన, పాటను ఆలపించిన విధానం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి అనుగుణంగా లేదని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇప్పటికే పలు వివాదాలతో వార్తల్లో నిలిచిన మంగ్లీపై ఈ అంశం కూడా చర్చకు దారితీసింది.
తెలంగాణ ఉద్యమ చరిత్రకు సంబంధించిన పాటలను ప్రదర్శించే సమయంలో మరింత బాధ్యతతో వ్యవహరించాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ వివాదంపై మంగ్లీ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు. సోషల్ మీడియాలో మాత్రం ఈ అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండగా, కొందరు ఆమెకు మద్దతు తెలుపుతుండగా మరికొందరు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

# జర్నలిస్టులకు ఇళ్లు.. ఆరోగ్యశ్రీకి నెలకు రూ.150 కోట్లు

మొదటిపేజీ తరువాయి

కోసం అధికార యంత్రాంగం పనిచేస్తోందని వెల్లడించారు.
ఖమ్మంలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడిన భట్టి విక్రమార్క, రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ పథకం నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రతి నెలా సుమారు రూ.150 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. పేద కుటుంబాలకు రూ.10 లక్షల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.
ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో అదనంగా 10 వేల పడకలను ఏర్పాటు చేస్తున్నట్లు భట్టి వెల్లడించారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.
రాష్ట్ర మంత్రివర్గం సమష్టిగా పనిచేస్తోందని, తెలంగాణ అభివృద్ధే అందరి లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. అసెంబ్లీ, లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. ఇదే విశ్వాసం కొనసాగితే 2028 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టి ప్రత్యర్థులు ఉండరని ధీమా వ్యక్తం చేశారు.
రైతులకు ఉచిత విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి స్పష్టం చేశారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు ఏర్పాటు చేసే ఆలోచన లేదని తెలిపారు. రైతుల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గదన్నారు.
ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియపై కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించిన భట్టి, ఓటర్ల మ్యాపింగ్, అన్‌మ్యాపింగ్ అంశాలను మీడియా నిశితంగా గమనించాలని కోరారు. ప్రభుత్వం తీసుకురానున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రజలకు మరింత భరోసా కల్పిస్తుందని చెప్పారు.



ధాన్యం కొనుగోళ్ల అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించిన భట్టి విక్రమార్క, రైతుల ప్రయోజనాల విషయంలో బీజేపీ స్పష్టమైన వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ నాయకులు రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా, కేంద్రం ద్వారా రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకునే దిశగా పనిచేయాలని సూచించారు.



## పుష్కర తెలంగాణ.. ముష్కరుల తెలంగాణగా మారింది: కేటీఆర్

**హైదరాబాద్, జూన్ 2:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఒకప్పుడు అభివృద్ధి, సంక్షేమానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోందని అన్నారు.

తెలంగాణ ఉద్యమ చరిత్రను ప్రస్తావించిన కేటీఆర్, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన కృషిని గుర్తు చేశారు. ఉద్యమ కాలంలో ప్రజల్లో చైతన్యం నింపేందుకు కేసీఆర్ అనేక రూపాల్లో పోరాటం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేక సవాళ్లను అధిగమించి సాధించిన విజయమని చెప్పారు.

రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన కేటీఆర్, "పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల తెలంగాణగా మారింది" అని వ్యాఖ్యానించారు. ప్రజల ఆశయాలతో ఏర్పడిన రాష్ట్రం అభివృద్ధి పథం నుంచి తప్పిపోతోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ చేసిన సేవలను ఉద్దేశపూర్వకంగా మరుగునపరుస్తున్నారని అన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం, తాగునీటి సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను ప్రస్తావిస్తూ కేసీఆర్ పాలనలో రాష్ట్రం సాధించిన పురోగతిని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణను దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు.

రాజకీయ పరిస్థితులపై స్పందించిన కేటీఆర్, గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేసి విజయాలు సాధించిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలతో అధికారంలోకి వచ్చినప్పటికీ వాటి అమలులో విఫలమవుతోందని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పరిపాలనా వ్యవస్థలు బలహీనపడుతున్నాయని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో వెనుకడుగు వేస్తోందని పేర్కొన్న కేటీఆర్, ప్రస్తుత పరిస్థితులు శాశ్వతం కాదన్నారు. 2028 ఎన్నికల్లో ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తారని, కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం అమలు

- **రాష్ట్ర అవతరణ దినోత్సవం నుంచి అమల్లోకి నూతన చట్టం**
- **కోర్టు అనుమతి లేకుండా లాయర్ల అరెస్టులకు అవకాశం లేదు**
- **తప్పుడు కేసులు పెడితే జైలు, జరిమానా**
- **దాడులు, బెదిరింపులపై కఠిన శిక్షలు**
- **ప్రాణహాని ఉంటే పోలీసు భద్రత కల్పింపు**

**హైదరాబాద్, జూన్ 2:**

న్యాయవాదుల భద్రత, వృత్తిపరమైన స్వేచ్ఛను పరిరక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన 'తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం-2026' రాష్ట్ర అవతరణ దినోత్సవం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు న్యాయశాఖ జీవో ఎంఎస్ నెం.41 ద్వారా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.

న్యాయవాదులు తమ విధులను ఎలాంటి భయాందోళనలు లేకుండా నిర్వర్తించేందుకు ఈ చట్టాన్ని రూపొందించినట్లు ప్రభుత్వం తెలిపింది. లాయర్లతో పాటు వారి కుటుంబ సభ్యుల భద్రతకు కూడా ఇందులో ప్రత్యేక నిబంధనలు కల్పించారు.

ఈ చట్టంలోని కీలక అంశం న్యాయవాదుల అరెస్టులకు సంబంధించినది. ఇకపై ఏ న్యాయవాదినైనా అరెస్టు చేయాలంటే సంబంధిత న్యాయస్థానం అనుమతి తప్పనిసరి. కోర్టు అనుమతి లేకుండా అరెస్టు చేసే అవకాశం ఉండదు. దీంతో అక్రమ అరెస్టులు, వేధింపులు, కక్షసాధింపు చర్యలకు అడ్డుకట్ట పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

న్యాయవాదులపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు నమోదు చేసిన వారిపై కూడా కఠిన చర్యలకు చట్టంలో అవకాశం కల్పించారు. అలాంటి కేసుల్లో మూడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.25 వేల వరకు జరిమానా విధించవచ్చు.

న్యాయవాదులు లేదా వారి కుటుంబ సభ్యులపై దాడులు, బెదిరింపులు, దుర్భాషలాడటం వంటి చర్యలను కూడా తీవ్రమైన నేరాలుగా పరిగణించనున్నారు. మొదటిసారి నేరం రుజువైతే ఆరు నెలల నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.25 వేల వరకు జరిమానా విధించవచ్చు. అదే నేరం మళ్లీ చేస్తే ఒకటి నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది.న్యాయవాదులకు ప్రాణహాని ఉందని భావించిన సందర్భాల్లో ప్రభుత్వం తక్షణమే పోలీసు భద్రత కల్పించనుంది. అలాగే వారి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. గతంలో న్యాయవాద దంపతులు వామన్‌రావు, నాగమణి హత్య ఘటన తర్వాత న్యాయవాదుల భద్రతపై విస్తృత చర్చ జరిగింది. బార్ కౌన్సిల్, న్యాయవాద సంఘాల విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించింది. శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన ఈ చట్టం ద్వారా న్యాయవాదుల భద్రతకు మరింత భరోసా లభించనుంది.

## 'పెద్ది' టికెట్ ధరల పెంపునకు గ్రీన్ సిగ్నల్

- **తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ**
- **సింగిల్ స్క్రీన్లలో రూ.100 వరకు అదనపు ధర**
- **మల్టీప్లెక్స్‌లలో రూ.125 వరకు పెంపునకు అనుమతి**
- **ప్రీమియర్ షోలకు ప్రత్యేక ధరలు**
- **10 రోజుల పాటు మాత్రమే అమలు**

**హైదరాబాద్, జూన్2:**

రామ్ చరణ్ కథానాయకుడిగా, బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' చిత్రానికి టికెట్ ధరల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ప్రస్తుతం అమలులో ఉన్న టికెట్ ధరలకు అదనంగా రూ.100 వరకు వసూలు చేసుకోవచ్చు. అలాగే మల్టీప్లెక్స్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై అదనంగా రూ.125 వరకు పెంచుకునే అవకాశం కల్పించారు.

సినిమా విడుదల సందర్భంగా నిర్వహించే ప్రత్యేక ప్రీమియర్ షోలకు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జూన్ 3 రాత్రి ప్రదర్శించే ప్రీమియర్ షోల టికెట్ ధరలను గరిష్ఠంగా రూ.600 వరకు నిర్ణయించుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఈ ధరల పెంపు సినిమా విడుదలైన తేదీ నుంచి 10 రోజుల వరకు మాత్రమే అమల్లో ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అనంతరం టికెట్ ధరలు సాధారణ రేట్లకే పరిమితం కానున్నాయి.

భారీ అంచనాల మధ్య విడుదలకు సిద్ధమవుతున్న 'పెద్ది' చిత్రానికి ప్రభుత్వం ఇచ్చిన ఈ అనుమతి నిర్మాతలు, పంపిణీదారులకు ఊరటనివ్వనుంది.

# ఓటరు జాబితా ప్రక్షాళన వేగం

- **రాష్ట్రంలో 68.30 శాతం మ్యాపింగ్ పూర్తి**
- **ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశాలు**
- **రాజకీయ పార్టీలతో సమన్వయం పెంచాలని సూచన**
- **ఆన్‌లైన్ సేవలపై విస్తృత ప్రచారం చేయాలని ఈసీఐ సూచన**
- **హైదరాబాద్‌లో ఎన్నికల సంఘం సమీక్ష సమావేశం**

**హైదరాబాద్, జూన్ 2:**



దేశవ్యాప్తంగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను తెలంగాణలో సమర్థవంతంగా అమలు చేసేందుకు ఎన్నికల అధికారులు చర్యలు చేపడుతున్నారు. రాష్ట్రంలో మూడో దశ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం అధికారులకు సూచించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో భారత ఎన్నికల సంఘం సీనియర్ అధికారులు అవినాష్ కుమార్, సంజయ్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న చర్యలను వివరించారు.

ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఇప్పటివరకు 68.30 శాతం మ్యాపింగ్ పూర్తయిందని సుదర్శన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సిబ్బంది నియామకం, సహాయ కేంద్రాల ఏర్పాటు, ప్రజలకు అవగాహన కల్పించే చర్యలపై వివరించారు.

ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం అధికారులు ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. రాజ్యాంగ నిబంధనలు, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950, ఓటర్ల నమోదు నియమాలు 1960కు సంబంధించిన అంశాలను వివరించారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన, తుది జాబితా విడుదల వరకు అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు అవగాహన కల్పించారు.

గణన ఫారాల నింపడంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నికల సంఘం అధికారులు సూచించారు. అలాగే ఓటర్లు అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించే అవకాశంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. 'బుక్ ఎ కాల్' సదుపాయం ద్వారా ఓటర్లకు సమాచారం చేరవేయాలని సూచించారు.

జిల్లా ఎన్నికల అధికారులు అన్ని రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని, బూత్ లెవల్ ఏజెంట్లను ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వాములను చేయాలని ఎన్నికల సంఘం పేర్కొంది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, సమగ్రంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

సమావేశంలో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి ఎం. సత్యవాణి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, మేడ్చల్ కలెక్టర్ ఎం. మనూ చౌదరి తదితర అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు లేవనెత్తిన సాంకేతిక, పరిపాలనా అంశాలపై ఎన్నికల సంఘం అధికారులు వివరణలు ఇచ్చారు.

## ఈ-వేలంతో రూ.202 కోట్ల ఆదా

**మొదటిపేజీ తరువాయి**

ద్వారా మెరుగైన ధరలు లభించాయని వెల్లడించారు. యాసంగి పంటల కొనుగోళ్లు కొనసాగుతున్న నేపథ్యంలో గోదాముల్లో నిల్వ ఉన్న ఖరీఫ్ మొక్కజొన్నను నెల రోజుల్లో పూర్తిగా తరలించాలని ప్రభుత్వం హెచ్1 బిడ్డర్లకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీంతో సుమారు 3.80 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అందుబాటులోకి వచ్చి, కొత్తగా కొనుగోలు చేస్తున్న పంటల నిల్వకు ఉపయోగపడుతుందని చెప్పారు.గతంలో గోదాముల వారీగా ఈటెండర్లు నిర్వహించే విధానం అమల్లో ఉండేదని మంత్రి తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన టెండర్లలో ఆశించిన ధరలు రాకపోవడంతో వాటిని ఆమోదించలేదన్నారు. రైతుల ప్రయోజనాలు, ప్రభుత్వ ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని కొత్త ఈవేలం విధానాన్ని ప్రవేశపెట్టినట్లు వివరించారు.దేశవ్యాప్తంగా మరింత మంది వ్యాపారులు పాల్గొనేలా రూపొందించిన ఈ విధానానికి మంచి స్పందన లభించిందన్నారు. మే 29న నిర్వహించిన ఈవేలంలో తీవ్ర పోటీ నెలకొనడంతో మెట్రిక్ టన్నుకు సగటున రూ.19,337 ధర లభించిందని తెలిపారు. ఇది గత టెండర్లతో పోలిస్తే టన్నుకు రూ.5,327 అధికమని చెప్పారు.రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొనుగోళ్లు చేపడుతోందని తుమ్మల పేర్కొన్నారు. కొనుగోలు, రవాణా, నిల్వ, నిర్వహణ ఖర్చులను భరిస్తూనే రైతులకు మద్దతుగా నిలుస్తోందన్నారు.ఇదే సందర్భంగా మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియామక ప్రక్రియపై కూడా మంత్రి వివరాలు వెల్లడించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీకి కొత్త పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.ఎనుమాముల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎర్ర ప్రియాంక, వైస్ చైర్‌పర్సన్‌గా బండి జనార్ధన్‌ను నియమించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 191 మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమించామని వెల్లడించారు. రైతులకు మెరుగైన సేవలు అందించడం, మార్కెట్ యార్డుల్లో పారదర్శకత పెంచడం, వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

## సంగారెడ్డిలో అంతర్రాష్ట్ర డ్రగ్స్ తయారీ కేంద్రం బట్టబయలు

**సంగారెడ్డి, జూన్ 2:**

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న అంతర్రాష్ట్ర డ్రగ్స్ తయారీ కేంద్రాన్ని మహారాష్ట్ర పోలీసులు ఛేదించారు. మండల పరిధిలోని పీచేర్యాగడి తండాలో ఉన్న రెండు ఫామ్‌హౌస్‌లలో అక్రమంగా డ్రగ్స్ తయారీ జరుగుతున్నట్లు గుర్తించి ప్రత్యేక బృందం దాడులు నిర్వహించింది. పక్కా సమాచారంతో ముంబై నుంచి వచ్చిన పోలీసు బృందం ఫామ్‌హౌస్‌లపై మెరుపు దాడి చేయగా, అక్కడ ల్యాబ్ తరహా ఏర్పాట్లు చేసి డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు బయటపడింది. తనిఖీల సందర్భంగా సుమారు మూడు కిలోల మెఫెడ్రోన్ డ్రగ్స్‌తో పాటు, వాటి తయారీకి ఉపయోగించే భారీ మొత్తంలో ముడి పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ముడి పదార్థాల విలువ సుమారు రూ.6.5 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రాథమిక విచారణలో డ్రగ్స్ తయారీకి అవసరమైన రసాయనాలను ముంబై నుంచి రహస్యంగా తరలించినట్లు తేలింది. నగర ప్రాంతాల్లో నిఘా ఎక్కువగా ఉండటంతో నిందితులు సంగారెడ్డి గ్రామీణ ప్రాంతంలోని ఫామ్‌హౌస్‌ను కేంద్రంగా ఎంచుకుని అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇక్కడ తయారు చేసిన డ్రగ్స్‌ను ముంబైతో పాటు ఇతర ప్రధాన నగరాలకు సరఫరా చేస్తున్నట్లు అనుమానిస్తున్నారు.

# లబ్ధిదారుల కల సాకారం

- **గృహప్రవేశాల్లో పాల్గొన్న మంత్రి**
- **ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ**
- **వరంగల్ అభివృద్ధికి కట్టుబాటు**

**హనుమకొండ, జూన్ 2**





తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లాలో పేదల గృహ కలలను సాకారం చేసే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శాయంపేటలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని వారికి ఆత్మీయ కానుకలు అందజేశారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయిన సుమారు 608 డబుల్ బెడ్రూమ్ ఇండ్లను ప్రజా ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు వెచ్చించి మరమ్మతులు చేపట్టి నివాసయోగ్యంగా మార్చిందని మంత్రి తెలిపారు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరిందన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో పేదల సమస్యలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగానే పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ఇళ్లు రాని వారు ఎవరూ అధైర్యపడవద్దని, కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వరంగల్, హనుమకొండ జిల్లాల్లో హైదరాబాద్ తరహాలో ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ప్రభుత్వ భూములను గుర్తించి పెద్ద ఎత్తున గృహ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు ధీటుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే పలు అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు అమలు చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## తెలంగాణ బాగుపడాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి: బండి సంజయ్

**హైదరాబాద్, జూన్ 2:**



కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ లబ్ధి కోసమేనని ఆరోపించారు. అవసరమైతే తాను, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కలిసి మహారాష్ట్ర ముఖ్యమంత్రితో సమావేశానికి సమన్వయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బండి సంజయ్, అనంతరం ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ ఉద్యమ ఆశయాలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశించిన స్థాయిలో లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం గందరగోళం, అవినీతి, కమిషన్ల పాలన కొనసాగుతోందని వ్యాఖ్యానించారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో బీజేపీ కీలక పాత్ర పోషించిందని బండి సంజయ్ పేర్కొన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లుకు తమ పార్టీ మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని విమర్శించారు.

ధాన్యం కొనుగోళ్ల అంశంలో కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. రాష్ట్రం పంపిన నివేదికల ఆధారంగానే కేంద్రం ధాన్యం సేకరణ చేపడుతోందని తెలిపారు. రైతుల ప్రయోజనాల విషయంలో కేంద్రం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందన్నారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర నిధులు కీలకమని పేర్కొన్న బండి సంజయ్, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మరింత పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్రానికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అవసరమని, అదే తెలంగాణ పురోగతికి దోహదపడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# చమురు మంటల్లో సామాన్యుడు

## పెట్రో రేషనింగే ఏకైక మార్గమా?

చమురు మంటలు చల్లారేలా లేవు. ఇప్పటికే వరుసగా నాలుగుసార్లు పెట్రో ధరలను పెంచేశారు. వాణిజ్య సిలిండర్ ధరలు అమాంతంగా పైకి ఎగబాకాయి. పెట్రో సంక్షోభం ఇంకెన్నాళ్లో తెలియదు. అంతర్జాతీయం గా ముడి చమురు ధరలు పెరగడంతో భారత్ లాంటి దేశాలకు గుదిబండగా మారింది. ధరల దాడి ఇప్పట్లో ఆగేలా లేదు. పొదుపు మంత్రం పాటించిన ప్రధాని మోడీ అన్నింటా విఫలం అవుతోంది. పొదుపు ప్రభుత్వంలో కానరావడం లేదు. ధరలను అదుపు చేసే చిత్తశుద్ధి కనిపించడం లేదు. పెట్రో ధరలతో అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఉప్పులు, పప్పులు మొదలుకుని అన్నీ పెరుగుతున్నాయి. వంటనూనెల ధరలు సలసల కాగుతున్నాయి. వీటిపై సమీక్షించాల్సిన కేంద్రం మిన్నకుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినా, వాటి డిమాండ్ తగ్గడం లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ పెట్రో, డీజిల్, గ్యాస్ అనివార్యం అయ్యింది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగడంతో వినియోగదారులు వేరే సరుకుల కొనుగోలు తగ్గించి పెట్రో ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు. అందుచేత పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడు వాటి డిమాండ్ తగ్గకపోగా ఇతర సరుకుల డిమాండ్ పడిపోతుంది. దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యం దిశగా అడుగులు వేస్తుంది. చమురు ఉత్పత్తుల సరఫరా ఎంతగా తగ్గితే అంతగా వాటి ధరలు పెరుగుతాయి. తగ్గిపోయిన సరఫరాకు తగ్గట్టు వాటి డిమాండ్ తగ్గిపోవాలంటే అంత ఎక్కువగా వాటి ధరలు పెరగాలి. అప్పుడు ఆర్థిక వ్యవస్థ అంత తీవ్రంగా మాంద్యంలో కూరుకుపోతుంది. దీనిపై ఆర్‌బిఐ గానీ, కేంద్రం కానీ సమీక్షించి చర్యలకు ఉపక్రమించడం లేదు. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధంతో ప్రపంచ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కు దాటేసింది. ప్రజలపైకి పెరిగిన చమురు భారాలను నెట్టడం అనివార్యంగా అనుసరిస్తున్నారు. ధరలు పెంయడం మినహా మిగతా చర్యలపై కేంద్రంలోని ఏ పాలకులు ఆలోచన చేయడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి వారి అవగాహన రాహిత్యం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలి. చమురు ధరలు పెరగడం అనేది దాని సరఫరా తగ్గినందువలన సంభవించేది కాదు. నిజానికి ఇప్పుడు ఒకవైపు యుద్ధం కొనసాగుతున్నా, చమురు నిల్వలు సరఫరాను కొనసాగించగల స్థాయిలోనే ఉన్నాయి. చమురు నిల్వలకు కొరత ఏర్పడబోతుందన్న అంచనాలతో ధరలు పెంచేస్తున్నారు. సరఫరా తగ్గడం, అంతర్‌ఆజతీయంగా బ్యారెల్ ధరలు పెరగడంతో ఆ భారం ప్రజలపై నెట్టేస్తున్నారు. వాస్తవానికి ఆర్థిక మాంద్యం వల్లే చమురు సరఫరాకు, డిమాండ్‌కు మధ్య సమతూకం ఏర్పడుతుంది. పెట్రో కొరత ఏర్పడినప్పుడు విచ్చలవిడి వినయోగాన్ని అదుపు చేయాలి. ప్రధానంగా సంపన్న వర్గాల వినియోగాన్ని నియంత్రించాలి. చమురు దిగుమతులు తగ్గినప్పుడు ఆ ప్రభావం వలన వినిమయం కూడా తగ్గిపోయి, ప్రత్యామ్నాయాల వైపు దృష్టి మళ్ళి దేశీయ ఉత్పత్తుల కోసం డిమాండ్ పెరుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ మీద ఈ విధానం ప్రభావం చూపుతుంది. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినప్పుడు దేశీయంగా పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచకపోతే ఆ పెట్రో ఉత్పత్తులను దేశీయంగా ఉత్పత్తి చేసేవారు. పంపిణీ చేసేవారు నష్టపోతారు. ఆ నష్టాన్ని ప్రభుత్వం సబ్సిడీ ద్వారా భరించవచ్చు. అప్పుడు చమురు దిగుమతులకు మనం డాలర్ల రూపంలో చెల్లించవలసినది 8 శాతం పెరుగుతుంది. పెట్రో ఉత్పత్తుల రేషనింగ్ ద్వారా సంపన్నుల వినిమయాన్ని అదుపు చేస్తే అప్పుడు వారి వినిమయం వేరే ఉత్పత్తులవైపు మరలుతుంది. ఉపాధి కూడా పెరగవచ్చు. అంతే కాదు, శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు పడిపోకుండా నిలబడతాయి. కేవలం సంపన్నుల వినిమయాన్ని మాత్రమే రేషనింగ్ ద్వారా అదుపు చేస్తే దానివల్లే పెట్రో వినిమయం అవసరమైన మోతాదు మేరకు తగ్గిపోతుందని కూడా చెప్పలేము. ఇది అందరికీ వర్తించాలి. ఇక్కడ మోడీ ప్రకటించిన పొదుపును అందరూ పాటించేలా తప్పనిసరి చేయాలి. పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచడం గాని, తద్వారా కోట్లాదిమంది ప్రజల మీద భారాలను మోపడం కాని, దేశ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం పెరగడానికి దోహదపడుతుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడంతో, తక్కిన ఉత్పత్తుల వినియోగం బాగా తగ్గిపోయింది. పైగా వినియోగదారులే పెట్రో ధరల పెంపు భారాన్ని కూడా భరించవలసి వచ్చింది. దాంతో సర్వత్రా ద్రవ్యోల్బణ పరిస్థితులు నెలకొన్నాయి. ఢిల్లీలో కాలుష్యాన్ని కంట్రోల్ చేయడానికి వాహనాలపై ఆంక్షలు విధించారు. ఇప్పుడు పెట్రోల్ కోసం కూడా ఇలా అంక్షలు విధించి ప్రజలను భాగస్వాములను చేయాలి. తగిన పద్ధతిలో కట్టుదిట్టంగా దానిని అమలు చేయడం సాధ్యమే. ఇలా చయడంతో పాటు, కాలర్ల అమ్మకాలనపైనా ఆంక్షలు విధించాలి. దీంతో పెట్రో ఆదాతో పాటు, కాలుష్యం కూడా తగ్గగలదు. ఎన్నో ప్రత్యమ్నాయ పద్దతులను అధ్యయనం చేయాల్సి ఉంది. అప్పుడే ధరల భారాన్ని ప్రజలపై పడకుండా చూడవచ్చు. నిల్వలు కరిగిపోకుండా చేయవచ్చు.

# మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

- పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు
- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హార్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!



**న్యూఢిల్లీ, జూన్ 2:** పశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నిమ్' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు వార్తా సంస్థ పేర్కొంది. ఈ చర్చల నిలిపివేతపై ఇరాన్ ప్రతినిధులు స్పందిస్తూ.. "లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిరంతరం సాగిస్తున్న అకృత్యాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. కాల్పుల విరమణ ఒప్పందానికి లెబనాన్ అంశం ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ ఇప్పుడు లెబనాన్‌తో సహా అన్ని రంగాలలోనూ ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించింది. అందుకే మధ్యవర్తుల ద్వారా అమెరికాతో జరుపుతున్న చర్చలను, పత్రాల మార్పిడిని ఇరాన్ బృందం తాత్కాలికంగా నిలిపివేస్తోంది" అని తస్నిమ్ నివేదించింది. ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయెల్ దళాలు పూర్తిగా వెనక్కి వెళ్లాలని, అలాగే గాజా, లెబనాన్‌లలో సైనిక చర్యలను పూర్తిగా నిలిపివేయాలనే తమ డిమాండ్లు నెరవేరే వరకు అమెరికాతో దౌత్యపరమైన చర్చలను తిరిగి ప్రారంభించే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి కొద్దిసేపటి ముందే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ సోషల్ మీడియా వేదికగా అమెరికా, ఇజ్రాయెల్‌లను హెచ్చరించారు. లెబనాన్‌లో ఉద్రిక్తతలు పెంచడం అంటే.. అమెరికాతో కుదిరిన విస్తృత కాల్పుల విరమణ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. "ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనేది నిస్సందేహంగా లెబనాన్‌తో సహా అన్ని రంగాలకు వర్తిస్తుంది. ఏదైనా ఒక రంగంలో దీనిని ఉల్లంఘిస్తే, అది అన్ని వైపులా ఉల్లంఘించినట్లే అవుతుంది. దీనివల్ల వచ్చే పరిణామాలకు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది." అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ పేర్కొన్నారు. అమెరికాతో దౌత్య సంబంధాలు తెంచుకోవడంతో పాటు, ఇరాన్ తన కూటమి దేశాలతో కలిసి అంతర్జాతీయంగా అత్యంత కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్'ను పూర్తిగా స్తంభించిపోయేలా చేయడానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు ప్రకటించింది. దీనితో పాటు ఎర్రసముద్రంలోని 'బాబ్ ఎల్ మండేబ్'జలసంధి లోనూ ఇతర వ్యూహాత్మక పంథాలను అస్త్రాలుగా మార్చి, ఇజ్రాయెల్ మరియు దానికి మద్దతు ఇస్తున్న దేశాలను ఆర్థికంగా, సైనికంగా 'శిక్షించాలని' ఇరాన్ కూటమి నిర్ణయించింది. గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయెల్ క్రూరమైన ఆర్మీ ఆపరేషన్లను తక్షణమే ఆపాలని, లేదంటే ఈ ప్రతిఘటన మరింత తీవ్రంగా ఉంటుందని ఇరాన్ పట్టుబడుతోంది. ఈ పరిణామాల వల్ల అంతర్జాతీయ చమురు సరఫరాకు మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భారత్‌లో ఎబోలా టెన్షన్

**ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి**

**అప్రమత్తమైన భారత ప్రభుత్వం**

**న్యూఢిల్లీ, జూన్ 2:** కెంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక ప్రకటన ద్వారా చెప్పింది. తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. మే 17, 2026న ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్' గా ప్రకటించింది. అలాగే ఆఫ్రికా సీడీసీ సైతం దీనిని ఖండాంతర భద్రతా ముప్పుగా పరిగణించిందని 'ద హిందూ' పత్రిక తన నివేదికలో తెలిపింది. ఈ ప్రమాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మే చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపట్టింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, విమానాశ్రయాల్లో పటిష్టమైన స్క్రీనింగ్, నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఇప్పటివరకు ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదనీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ముందస్తు జాగ్రత్తగా అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి చేశారు. గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి నేరుగా వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించి




వచ్చిన వారు కచ్చితంగా స్వీయ నిర్బంధంలో ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ గట్టిగా సూచించింది. ఒకవేళ ఆ ప్రయాణికులలో అకస్మాత్తుగా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు, లేదా శరీరంలో ఎక్కడినుంచైనా అకారణంగా రక్తస్రావం కావడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే స్థానిక ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలి. సాయం కోసం వెంటనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ '1075' కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది. సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఇతరులకు వ్యాధి సోకకుండా నిరోధించవచ్చని ది హిందూ రిపోర్ట్ చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పంపింది. ఆసుపత్రులలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, పరీక్షల కోసం ల్యాబొరేటరీలను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. విమానాశ్రయంలో ఎవరైనా అనుమానిత రోగులు గుర్తిస్తే వెంటనే వారిని ప్రత్యేక అంబులెన్సుల ద్వారా ఐసోలేషన్ సెంటర్లకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

# మరో రికార్డు దిశగా మోడీ

- 7 రోజుల్లో నెహ్రూ రికార్డుకు బ్రేక్
- వరుసగా అత్యధిక కాలం ప్రధానిగా కొత్త చరిత్ర
- జూన్ 10న ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశం
- చంద్రబాబు ప్రవేశపెట్టనున్న ప్రత్యేక తీర్మానం
- 9 వేల రోజుల పాలనా నాయకత్వానికి చేరువైన మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 2:** ప్రధాని నరేంద్ర మోడీ మరో చారిత్రాత్మక మైలురాయికి చేరువయ్యారు. మరో ఏడు రోజుల్లో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న వరుసగా అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన రికార్డును అధిగమించనున్నారు. జూన్ 9 నాటికి మోడీ వరుసగా 4,398 రోజులు ప్రధానిగా కొనసాగి కొత్త రికార్డును నమోదు చేయనున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ 1952 మే 13న తొలి లోక్‌సభ ఎన్నికల అనంతరం ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత 1964 మే 27 వరకు వరుసగా 4,397 రోజుల పాటు ప్రధానిగా కొనసాగారు. ఇప్పుడు అదే రికార్డును మోడీ అధిగమించబోతున్నారు. 2014 మే 26న ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోడీ, 2019లో రెండోసారి, 2024లో మూడోసారి వరుస విజయాలు సాధించి పదవిలో కొనసాగుతున్నారు. ఈ చారిత్రాత్మక సందర్భంగా జూన్ 10న ఎన్డీఏ ముఖ్యమంత్రులు, మిత్రపక్షాల నేతల సమావేశం నిర్వహించేందుకు కూటమి సిద్ధమవుతోంది. మోడీ నాయకత్వంలో దేశం సాధించిన పురోగతి, కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన కీలక కార్యక్రమాలను ప్రశంసిస్తూ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించనున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానిగా మోడీ ఇప్పటికే అనేక రికార్డులను సొంతం చేసుకున్నారు. అత్యధిక కాలం పదవిలో కొనసాగిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా చరిత్ర సృష్టించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ పేరిట ఉన్న 2,272 రోజుల రికార్డును కూడా గతంలోనే అధిగమించారు. అలాగే వరుసగా మూడు సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా నిలిచారు. మోడీ రాజకీయ జీవితంలో మరో విశేషం కూడా ఉంది. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, 2014 మే వరకు ఆ పదవిలో కొనసాగారు. అనంతరం ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికైన ప్రభుత్వాలకు నిరంతరాయంగా నాయకత్వం వహిస్తూ సుమారు 9 వేల రోజుల పాలనా అనుభవాన్ని నమోదు చేశారు. దేశ రాజకీయ చరిత్రలో ఎన్నికైన ప్రభుత్వాలకు ఇంత సుదీర్ఘ కాలం నిరంతరాయంగా నాయకత్వం వహించిన నేతగా మోడీ కొత్త అధ్యాయాన్ని లిఖించబోతున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# సీబీఎస్ఈ అన్ స్క్రీన్ మార్కింగ్ వివాదం

**న్యూఢిల్లీ, జూన్ 2:** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆన్-స్క్రీన్ మార్కింగ్ కు సంబంధించిన వివాదం మరింత ముదురుతోంది. కోఎంప్ట్ ఎడ్యుటెక్ సంస్థకు కాంట్రాక్ట్ కేటాయించిన విధానంపై సీబీఎస్ఈ నుంచి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పూర్తి నివేదిక కోరింది. ఈ వ్యవహారంలో అవకతవకలు జరిగాయని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరించింది. కోఎంప్ట్ కు కాంట్రాక్టును కేటాయించేటప్పుడు అనుసరించిన విధానాలు, నిర్ణయం తీసుకునే పక్రియలో పాల్గొన్న అధికారులతో సహా, టెండర్ పక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సీబీఎస్ఈని మంత్రిత్వ శాఖ కోరింది. తొలిసారిగా అమలు చేసిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వేల ఫిర్యాదులు వచ్చాయి. కొన్ని సమాధాన పత్రాలు సరిగా స్కాన్ కాకపోవడం, పేజీలు కనిపించకపోవడం, మార్కుల లెక్కల్లో పొరపాట్లు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కొన్ని వేల జవాబు పత్రాలను తిరిగి మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాల్సి వచ్చింది . వివాదం రాజకీయ రంగు కూడా పులుముకుంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు (అఃఞాఇ బి।నిట।స ఇనీనిబిసనీల।సబా). ఓఎస్ఎమ్ టెండర్ పక్రియలో మార్పులు చేసి కోఎంప్ట్‌కు అనుకూలంగా నిబంధనలను సడలించారని ఆరోపించారు. టెండర్ నిబంధనల్లో పలు మార్పులు జరిగాయని, దీంతో సంస్థకు అర్హత లభించిందని ఆయన పేర్కొన్నారు.




# పీర్జాదిగూడలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**



**మేడిపల్లి, రాజముద్ర న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో అమర వీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహాల వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నాయకత్వాన్ని గుర్తు చేసుకుంటూ తెలంగాణ ఆవిర్భావం వెనుక ఉన్న ఉద్యమ చరిత్రను కొనియాడారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రం అనేది కోట్లాది ప్రజల కల. ఆ కలను సాకారం చేయడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన ఉద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది."తెలంగాణ అనేది ఒక రాష్ట్రం మాత్రమే కాదు... అది త్యాగాల ఫలితం, ఆత్మగౌరవానికి ప్రతీక. అమరవీరుల ఆశయాలు, కేసీఆర్ చూపిన దిశే తెలంగాణ భవిష్యత్తుకు మార్గదర్శకం."తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన కేసీఆర్ చూపిన మార్గంలో రాష్ట్ర హక్కులు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కొడే పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, జిలాని పాషా, కందుకూరి ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, ప్రవీణ్ రెడ్డి, శ్రీరాములు గౌడ్, అయోధ్య యాదవ్, శ్రీకాంత్, జోసెఫ్ రెడ్డి, శివరాజు, వారికల శ్రీనివాస్, రాయల అశోక్, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్, వెంకట్, రామకృష్ణ, తిరుమలేష్, అమర్ పటేల్, అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, పుల్ల శ్రీనివాస్, మేడబోయిన విజయ్ యాదవ్, జమీల్, సుభాన్, కళ్యాణి, ఇందిర, లావణ్య, సరస్వతి, సరిత, సావిత్రి, సంధ్య, పన్నాభాయ్, అక్కల శ్రీనివాస్, పాశం నరేందర్ రెడ్డి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారులకు రూ.25 వేల పింఛన్, 250 గజాల స్థలం ఇవ్వాలి: టీయూజేఏసీ

**కొత్త కొత్తూరులో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.. ఉద్యమకారుల డిమాండ్లు**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి: తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఉద్యమకారునికి రూ.25 వేల పింఛన్, 250 గజాల ఇంటి స్థలం, ఉచిత రైలు పాస్, ఉచిత బస్సు పాస్, తామ్రపత్రం ఇవ్వాలని టీయూజేఏసీ జిల్లా అధ్యక్షులు మాదాసు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో కొత్త కొత్తూరు గ్రామంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీయూజేఏసీ జిల్లా అధ్యక్షులు మాదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరులందరికీ జోహార్లు అర్పించారు."ఉద్యమానికి అనుగుణంగా అనేకమంది పోరాటాలకు వచ్చి, ఉద్యమం కోసం పోరాటం చేసి తెలంగాణను సాధించుకోవడం జరిగింది. తెలంగాణ సాధనలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించాలి. ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీయూజేఏసీ రాష్ట్ర నాయకులు మందడి వేంకటేశ్వరావు, తీగ రాములు, ఉద్యమ మండల నాయకులు గుగులోత్ ఆంజనేయులు, సురేపల్లి జ్ఞానరత్నం, ఉద్యమ నాయకులు కాకుమాని మల్లికార్జునరావు, సూరగని చిన్న యాకయ్య, మేకల వెంకటేశ్వర్లు, కార్లపూడి కోటయ్య, బానోత్ మోహన్, గుగులోత్ నాగేశ్వరావు, చింతల మధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల తెలంగాణ ను అభివృద్ధి చేసుకుందాం




- మాజీ మేయర్ అజయ్ యాదవ్
- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో మాజీ మేయర్ అజయ్ యాదవ్

**బోడుప్పల్, రాజముద్ర న్యూస్:** అనేకమంది వీరుల త్యాగాల ద్వారా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత తెలంగాణ పౌరులుగా మనందరిపై ఉందని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అజయ్ యాదవ్ మాట్లాడుతూ నాలుగు కోట్ల మంది ప్రజల చిరకాల కళను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత తల్లి సోనియా గాంధీకే దక్కుతుందని అన్నారు. గత పది సంవత్సరాల పాటు త్యాగాల ద్వారా సిద్ధించిన తెలంగాణను కేవలం ఒక కుటుంబ బోగాల కోసమే వాడుకున్నారని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నా వారికి విలువ లేకుండా చేశారని వాపోయారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో ఉద్యమకారులకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. గడీల పాలనకే పరిమితమైన తెలంగాణ ను గ్రామాలకు తరలివచ్చేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలనకే దక్కుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత పౌరులుగా మనందరిపై ఉందని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారులకు పింఛన్ ఇవ్వాలి: బీజేపీ డిమాండ్

**నేలకొండపల్లిలో ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు**
**- కాంగ్రెస్‌పై బీజేపీ విమర్శలు**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మండల బీజేపీ కార్యాలయంలో జాతీయ జెండా ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులు అందరికీ పింఛన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. "ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు అనేక వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను మర్చిపోయింది" అని విమర్శించారు. "ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వెంటనే పింఛన్లు మంజూరు చేయాలి" అని సుధాకర్ డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, మండల అధికార ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల ఉపాధ్యక్షులు పురాణ దివాకర్, కొండా హర్షవర్ధన్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, మండల నాయకులు అల్లు కృష్ణారావు, కందరబోయిన గోపి, కొదమగుంట్ల స్వామిదాస్, బానోత్ శ్రీనివాస్, రావేళ్ల మురళి, దేశబోయిన వేణు, ఎలిగేటి గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**మాజీ మేయర్ అమర్ సింగ్**

**బోడుప్పల్ సర్కిల్, రాజముద్ర న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2026 జూన్ 2వ తేదీన బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ, మాజీ మేయర్లు అమర్ సింగ్, అజయ్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, ఉపాధ్యక్షులు, ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ యువ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధనలో జరిగిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ, రాష్ట్ర ప్రగతికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేసిన కొప్పుల వెంకట్ రెడ్డి



**మోటకొండూరు మండలం. రాజముద్ర న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కొండాపురం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొప్పుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకొని వారికి నివాళులర్పించారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల మహేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ సుభద్ర, అనూష, వనిత, మీన, సంపత్ రెడ్డి, పంచాక్షరి, సుభాష్ మరియు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచులు

**ఆత్మకూరు (ఎం) రాజముద్ర న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలంలోని సర్వపల్లి, పారుపల్లి, తిమ్మాపురం గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, దయ్యాల మాధవి శ్రీనివాస్, కోసన లక్ష్మి కిష్టయ్య ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరవై ఏళ్ల కళా సాకారం కావడంలో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ తల్లికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకులు అందజేసిన స్థానిక సర్పంచులు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్లు,వార్డ్ మెంబర్స్, అంగన్వాడి టీచర్లు, మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జవహర్‌నగర్‌లో రేపు 'మానవహారం'

- గబ్బిలాలపేట ప్రభుత్వ పాఠశాల సాధన కమిటీ (జేఏసీ ) పిలుపు
- అఖిలపక్ష సమావేశంలో జేఏసీ నిర్ణయం..



**జవహర్‌నగర్, రాజముద్ర న్యూస్:** గబ్బిలాలపేటలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం (జూన్ 3) జవహర్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ 'మానవహారం' నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పాఠశాల సాధన కమిటీ (జేఏసీ ) నాయకులు ప్రకటించారు. మంగళవారం గిరిప్రసాద్ నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో జేఏసీ కన్వీనర్ తోటపల్లి శంకర్ అధ్యక్షతన అఖిలపక్ష అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గబ్బిలాలపేట పరిసర ప్రాంతాల విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాల సాధన కోసం రేపు అంబేద్కర్ విగ్రహం వద్ద దాదాపు 200 మందితో శాంతియుతంగా మానవహారం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి గబ్బిలాలపేట, గిరిప్రసాద్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, శాంతినగర్, నందమూరి నగర్ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ అఖిలపక్ష సమావేశంలో జేఏసీ కో–కన్వీనర్ ఆర్. నరసింహ గౌడ్, శివరాయణ, దర్శనం యాదగిరి, గడ్డం సదానందం, షేక్ షావలి, ప్రవీణ్, దుర్గేష్, సూర వెంకటయ్య, సావిత్రి, పషా మియా, కలేషా, లక్ష్మీబాయి, ప్రతాప్, శ్రీదేవి, మంజుల, జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం

మాజీ చైర్మన్ చంద్రారెడ్డి



**నాగారం, రాజముద్ర న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ.. రానున్న రెండు సంవత్సరాలలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధనలో భారతీయ జనతా పార్టీ పోషించిన పాత్రను గుర్తు చేస్తూ..పార్లమెంట్లో తెలంగాణ బిల్లు బీజేపీ సంపూర్ణ మద్దతు తెలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.

## ఎన్. పి. ఆర్.డి రాష్ట్ర కమిటీలో వికారాబాద్ జిల్లా నుండి మరో ముగ్గురికి చోటు







**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీలోకి వికారాబాద్ జిల్లా నుండి కొత్తగా మరో ముగ్గురికి అవకాశం కల్పించబడినదని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్ శంకర్ తెలిపారు. పరిగి నుండి సత్యమ్మ, కొడంగల్ నుండి విశ్వమ్మా, వికారాబాద్ (నవాబుపేట్ )నుండి నారాయణ గౌడ్ లను మే 30–31 తేదీల్లో యాదగిరిగుట్టలో జరిగిన రాష్ట్ర విస్తృత సమావేశంలో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామని వారు తెలిపారు. జిల్లా వికలాంగుల సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. రాష్ట్ర కమిటీలోకి ఎన్నుకోవడం పట్ల జిల్లా తరుపున కృతజ్ఞతలు తెలియచేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీలో ఎన్నుకున్నందుకు సత్యమ్మ, విశ్వమ్మ, నారాయణ గౌడ్ లు కృతజ్ఞత తెలిపారు.

## యువకుడి ఆత్మహత్యాయత్నం



**రాజముద్ర న్యూస్, శంకరపట్నం:** శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన దొంగల సతీష్ (30) గొర్రెలకు ఉపయోగించే మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామపంచాయతీ ఆవరణలో సతీష్ మందు తాగినట్లు గమనించిన గ్రామస్తులు వెంటనే 108కు సమాచారం అందించారు. దీంతో 108 ఈఎంటి గూడూరు సతీష్ రెడ్డి, పైలట్ మత్తి గోపికృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం అంబులెన్స్‌లో హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియరాలేదు.

## మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు గౌ.డా.కె.కేశవరావు
- వేడుకల్లో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లు పాల్గొన్నారు..









**మేడ్చల్ జిల్లా కలెక్టరేట్, రాజముద్ర న్యూస్:** మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు గౌ.డా.కె.కేశవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లతో కలిసి గౌ.డా.కె.కేశవ రావు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం డా.కె.కేశవరావు మాట్లాడుతూ.. జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ పథకాల వివరాలను, వాటి పురోగతిని సందేశం ద్వారా వివరించారు. జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా గూడులేని పేదలకు నీడకల్పించి వారి భవిష్యత్తుకు భరోసాకల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని మన దేశంలోనే కాక, ప్రపంచ స్థాయిలో నెంబర్ వన్ గా నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ –2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ –2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించటం జరుగుతుందన్నారు. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుందని, రాష్ట్రాన్ని క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ), ప్యూర్ (పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ), రేర్ (రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ ఎకానమీ) గా వర్గీకరించుకుని వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయరంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా ఎదగడానికి ప్రణాళికలు రూపొందించటం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన ముగ్గురి కుటుంబ సభ్యులను శాలువా, పండ్ల బోకే తో సన్మానించారు. అంతకుముందు కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నము వద్ద పూల గుచ్చాలతో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కీసర ఎంఆర్ఓ యాదగిరి రెడ్డి లు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ వేడుకలలో డిఆర్ ఓ మాలతి, ఇంచార్జీ మైనార్టీ అధికారి జి. కాంతమ్మ, కలెక్టరేట్ ఎఓ సుజాత, వ్యవసాయ శాఖ చంద్రకళ, సివిల్ సప్లై శాఖ డియం. సుగుణబాయి,డియస్ ఓ శ్రీనివాసరెడ్డి డిఆర్డిఓ సాంబశివరావు, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, ఇంటర్మీడియెట్ అధికారి కిషన్, డిటిఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు,సమీకృత కలెక్టర◌ేట్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం దాపరికం దేనికో.. ఆర్టీఐ చట్టంపై నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు

**ఇంటి మ్యూటేషన్ సమాచారం ఇవ్వని చెన్నారం పంచాయతీ సెక్రటరీకి స్టేట్ కమిషన్ నోటీసులు**

**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** పూర్తిస్థాయిలో అమలు కాని ఆర్టీఐ చట్టం.. సమాచారం ఇవ్వకుండా దాపరికం చేస్తున్న అధికారులు.. చట్టం నిబంధనలు పట్టించుకోని తీరుతో నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామ పంచాయతీ సెక్రటరీకి తెలంగాణ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ నోటీసులు జారీ చేసింది.

**వివరాల్లోకి వెళ్తే:** చెన్నారం గ్రామానికి చెందిన ఒక సామాజిక కార్యకర్త 09/10/2025 తేదీన గ్రామ పంచాయతీ సెక్రటరీకి ఆర్టీఐ చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. గ్రామంలో ఎన్ని ఇళ్లకు మ్యూటేషన్ చేశారు, ఎవరెవరి పేర్లపై చేశారు, వారి అడ్రస్సులు తెలపాలని సమాచారం కోరారు.అయితే సదరు సెక్రటరీ అట్టి సమాచారాన్ని ఇవ్వకుండా దాపరికం చేశారు. చట్టం నిబంధనలు తెలుసుకోకుండా, సెక్షన్ 7(5) ప్రకారం బీపీఎల్ కార్డు ఉన్నవారికి ఉచితంగా సమాచారం ఇవ్వాలని కోర్టు ఆర్డర్లు చెప్పినా.. 'నాకు అలాంటి చట్టాలు లేవు' అని అర్థంపర్థం లేని విధంగా 'డబ్బులు కట్టాలి' అంటూ లెటర్ ద్వారా సమాధానం ఇచ్చి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు ఆర్టీఐ చట్టం ప్రకారం దరఖాస్తు ఫీజు రూ.10 చెల్లిస్తే, మొదటి 20 పేజీల సమాచారం ఉచితంగా, ఆ తర్వాత ఒక్కో పేజీకి రూ.2 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణలో రూ.3 చొప్పున వసూలు చేస్తున్నారు. కానీ సెక్రటరీ ఎన్ని పేజీల సమాచారం ఉందో, ఎంత ఫీజు కట్టాలో స్పష్టంగా చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. సెక్రటరీ తీరుతో విసిగిపోయిన సామాజిక కార్యకర్త తెలంగాణ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్‌కు అప్పీల్ చేశారు. అప్పీల్‌ను పరిశీలించిన కమిషన్ స్పందిస్తూ.. చెన్నారం గ్రామ పంచాయతీ సెక్రటరీ జూన్ 4వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. సమాచారం ఎందుకు ఇవ్వలేదో వివరణ ఇవ్వాలని, పూర్తి రికార్డులతో హాజరు కావాలని ఆదేశించింది. ఆర్టీఐ చట్టాన్ని పక్కాగా అమలు చేయాల్సిన అధికారులే చట్టాన్ని ఉల్లంఘిస్తూ సమాచారాన్ని దాచిపెడుతుండటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. చట్టంపై అవగాహన లేని అధికారులపై కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.



TELANGANA INFORMATION COMMISSION
(Under Right to Information Act, 2005)
D.No.5-4-399, Samachara Hakku Bhavan (Old ACB Building), Mojam-Jahi-Market, Hyderabad - 500 001 - Phone: 040-24740667 (Off)

NOTICE

Case No.16455/SIC-PVSR/2025 Date:13-05-2026

Ref:- 1. 6(1) Application dated 09-10-2025 filed before the PIO.
2. 19(1) 1st Appeal dated 13-11-2025 filed before the 1st Appellate Authority.
&&&

Whereas Sri A. Saidulu has filed an appeal U/s 19(3) of the RTI Act, 2005 before this Commission against the Public Authority; and whereas the said appeal is posted for hearing on the 04th day of June, 2026 at 10.00 a.m.

A. The Respondents are hereby directed to appear in person before the Commission in Room No. 204 at Second floor at 10.00 a.m. on the 04th day of June, 2026 along with written affidavits containing:

B. The Appellant to attend the hearing on the said date and time along with affidavits containing the:

All Appeals will be decided on the basis of material placed before the Commission and as per the merits of the case.
Given under the seal of the Telangana Information Commission on this, the 13th day of May, 2026.

Encl:- (i). 6(1) application; (ii). Blank Affidavit form.

// BY ORDER //

SIC-PVSR

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేద్దాం...
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఏఎస్ రావు నగర్, రాజముద్ర న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోనీ రాధిక చౌరస్తాలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై జండా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. జూన్ 2 తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, అసమానతలు, అవమానాలు, అణిచివేతల నుండి విముక్తి పొంది స్వరాష్ట్ర స్వప్నం సాకారమైన చారిత్రక దినమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి కృషిని గుర్తు చేసుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమార స్వామి, పార్టీ సీనియర్ నాయకులు బేతాళ బాలరాజు, మురళి పంతులు, రమేష్ చారి, కందుల లక్ష్మీనారాయణ, తెలంగాణ పద్మ, కె సత్తమ్మ, గొల్ల పద్మ, సింగారపు మనమ్మ, కె.కృష్ణ, ఎస్ కె రహీం, ఎంపీ దాస్, మొగిలయ్య, సింగారపు రాజు, ఈ భాస్కర్, పి.సురేందర్ రావు, గోవర్ధన చారి,మాట్ల గిరి, సకినాల రవి,సాయి రెడ్డి, నాగపురి రాజు, సహదేవ చారి, హరినాథ్ రెడ్డి, పంతులు నరసింహ,రత్నాల కనకయ్య, ఆనంద్ చారి, ఎం రమేష్,పిట్టల రాజు, పాషా, సత్యనారాయణ గౌడ్ సురేష్, పి కుమార్, సాయి, సత్యనారాయణ, ఉపేందర్ గౌడ్, సురేందర్ చారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజుల పాటు ప్రజా పాలన గ్రామ, వార్డు సభలు



**రాజముద్ర న్యూస్, మంచిర్యాల:** 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో గ్రామసభలు, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి డీజీపీ సీవీ ఆనంద్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. ఈ సభలలో ప్రత్యేక ఓటరు సవరణ, యాసంగి ధాన్య సేకరణ వేగవంతం చేయడం, మరియు వచ్చే ఖరీఫ్ సీజన్ కు రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీపై ప్రణాళికలు రూపొందించాలని సీఎస్ సూచించారు. సభల ద్వారా మహిళల రక్షణ, మాదకద్రవ్యాల నివారణ, రహదారి భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగు కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు చేపట్టాలని, వన మహోత్సవానికి మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, ఆర్డీఓ శ్రీనివాస్ రావు, డీఆర్ డీఓ కిషన్, జెడ్పీ సీఈఓ గణపతి,డీపీఓ వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాటం: ఒక చారిత్రక విశ్లేషణ



తెలంగాణ పోరాటం అనేది కేవలం ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం మాత్రమే కాదు. అది సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అస్తిత్వం కోసం ఆరు దశాబ్దాలుగా సాగిన ప్రజా ఉద్యమం. ఈ పోరాటాన్ని ప్రధానంగా మూడు దశలుగా చూడవచ్చు.

**1. మొదటి దశ: విలీనం నుంచి అసంతృప్తి వరకు (1956-1969)**

1948లో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా "పెద్దమనుషుల ఒప్పందం"తో తెలంగాణను ఆంధ్ర రాష్ట్రంతో కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశారు. ఈ ఒప్పందంలో తెలంగాణకు రక్షణలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ముల్కీ నిబంధనలు, తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు, ఉద్యోగాల్లో స్థానికులకు ప్రాధాన్యం వంటివి అందులో ఉన్నాయి. అయితే ఆ హామీలు అమలు కాలేదనే అసంతృప్తి మొదలైంది. ఉద్యోగాలు, నీటి వాటాలు, నిధుల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం జరుగుతోందనే భావన బలపడింది. దీని ఫలితమే 1969 నాటి "జై తెలంగాణ" ఉద్యమం. ఖమ్మంలో రవీంద్రనాథ్ ఆమరణ నిరాహారదీక్షతో మొదలైన ఈ ఉద్యమం ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా విద్యార్థుల పోరాటంగా మారింది. పోలీసు కాల్పుల్లో 369 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. చివరకు ప్రధాని ఇందిరాగాంధీ "అష్టసూత్ర పథకం" ప్రకటించడంతో ఉద్యమం సద్దుమణిగింది.

**2. రెండో దశ: నిశ్శబ్ద కాలం మరియు మలిదశ ఉద్యమ బీజాలు (1970-2000)**

1969 తర్వాత రెండు దశాబ్దాలు ఉద్యమం నిశ్శబ్దంగా ఉన్నా, అసంతృప్తి మాత్రం కొనసాగింది. 1973లో "జై ఆంధ్ర" ఉద్యమం రావడంతో ముల్కీ నిబంధనలు రద్దయ్యాయి. దీంతో తెలంగాణ ఉద్యోగుల భద్రత దెబ్బతిన్నదని భావించారు. 1990ల్లో ప్రపంచీకరణ తర్వాత హైదరాబాద్ ఐటీ కేంద్రంగా అభివృద్ధి చెందినా, తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో రైతు ఆత్మహత్యలు, వలసలు పెరిగాయి. గోదావరి, కృష్ణా నదులపై ప్రాజెక్టులు ఉన్నా తెలంగాణ భూములకు నీళ్లు అందని పరిస్థితి. ఈ నేపథ్యంలో ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ మళ్లీ తెరపైకి వచ్చింది. 1997లో వరంగల్ డిక్లరేషన్, 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ స్థాపనతో మలిదశ ఉద్యమానికి బీజం పడింది.

**3. మూడో దశ: మలిదశ ఉద్యమం మరియు రాష్ట్ర ఆవిర్భావం (2001-2014)**

2001 నుంచి ఉద్యమం రాజకీయ రూపం తీసుకుంది. "నీళ్లు, నిధులు, నియామకాలు" అనే నినాదంతో టీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లింది. విద్యార్థులు, ఉద్యోగులు, కవులు, కళాకారులు, న్యాయవాదులు అందరూ భాగస్వాములయ్యారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతమైంది. విద్యార్థుల ఆత్మబలిదానాలు, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె, సాగర హారం వంటి కార్యక్రమాలతో ఉద్యమం తారాస్థాయికి చేరింది. చివరకు 2013 జూలై 30న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. 2014 ఫిబ్రవరి 18న పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు ఆమోదం పొందింది. 2014 జూన్ 2న తెలంగాణ దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించింది.

**ఉద్యమ ప్రత్యేకతలు:**

1. సాంస్కృతిక కోణం: బతుకమ్మ, బోనాలు, ఒగ్గు కథలు, గొల్ల సుద్దులు వంటి సాంస్కృతిక రూపాలను ఉద్యమంలో విరివిగా వాడారు. కాళోజీ "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అనే మాట ఉద్యమానికి ప్రాణం పోసింది.
2. విద్యార్థుల పాత్ర: 1969 నుంచి 2014 వరకు ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల విద్యార్థులు ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారు.
3. అహింసాయుత పంథా: కొన్ని హింసాత్మక ఘటనలు మినహా, దీక్షలు, ర్యాలీలు, మానవహారాలు వంటి గాంధేయ మార్గంలోనే ఉద్యమం సాగింది.

**ముగింపు:**

తెలంగాణ పోరాటం ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షకు ఉన్న బలాన్ని చాటిచెప్పింది. ఇది ఒక ప్రాంత ప్రజలు తమ ఆత్మగౌరవం, వనరులపై హక్కు, పాలనలో భాగస్వామ్యం కోసం చేసిన సుదీర్ఘ పోరాటం. 2014లో రాష్ట్రం ఏర్పడినా, ఉద్యమ ఆకాంక్షలు అయిన నీళ్లు, నిధులు, నియామకాల సాధన అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతోంది. తెలంగాణ ఉద్యమం భవిష్యత్ తరాలకు ఒక పాఠం: ప్రజా ఉద్యమాలు అహింసాయుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో సాగితే లక్ష్యాన్ని చేరుకోగలవని నిరూపించింది.

- ఖమ్మం రిపోర్ట్ ఎల్లుట్ల సైదులు....
రాజముద్ర పత్రిక...

## గ్రామ గ్రామాన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అమరవీరుల ఆశయ సాధనకు కట్టుబడి పని చేయాలి**



**రామారెడ్డి రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాప ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఉప్పల్వాయిలో మాజీ రైతు బంధు అధ్యక్షుడు నారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు, గ్రామ బి ఆర్ఎస్ అధ్యక్షుడు పురం లక్ష్మణ్ పార్టీ జెండా ఆవిష్కరించి అలాగే గొల్లపల్లిలో రెడ్డి మల్లేష్ జెండా ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనుకంటి శివరాణి రాజేందర్, వార్డ్ మెంబర్స్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనేక పోరాటాల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆమె రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ అనేక పోరాటాలు, త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి అన్ని రంగాలలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆ అభివృద్ధిలో భాగస్వాములు కావడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఇటీవలే డిజిపి తెలంగాణను మావోయిస్టు రహిత రాష్ట్రంగా ప్రకటించడం మన పోలీస్ శాఖ సాధించిన అతిపెద్ద విజయమని, ఇది ప్రతి ఒక్కరికీ గర్వకారణమని ఎస్పీ స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడంలో శాస్త్రీయ పద్ధతులను అవలంబించడంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. వృత్తిపరమైన నిబద్ధత, ప్రజలతో మర్యాదపూర్వక ప్రవర్తన తక్షణ ప్రజా సేవలో మన పోలీసులు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచారని ప్రశంసించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ సిబ్బంది పనితీరుపై ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో కూడా బాధ్యతాయుతంగా పనిచేస్తూ జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకు మరింత మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య, డిటిసి డిఎస్‌పి శ్రీనివాస్, వికారాబాద్ డిఎస్‌పి అంజయ్య, ఏఆర్ డిఎస్‌పి వీరేష్, ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు,ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్ఐ సంతోష్**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో ఎస్ఐ పి.సంతోష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పోలీస్ సిబ్బంది నివాళులర్పించారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల ఆశయాలను సాకారం చేసే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎస్ఐ సంతోష్ పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో ఏఎస్ఐలు కోటేశ్వరరావు, లతీఫ్ షరీఫ్, హెడ్ కానిస్టేబుళ్లు ఖాసీం, హనుమంతరావు, పోలీస్ కానిస్టేబుళ్లు రామకృష్ణ, శ్రీనివాసు, హరి, రాము, సైదులు, నాగరాజు, రాజేష్, రమాదేవి, హోంగార్డులు బచ్చలకూరి శ్రీనివాసరావు, అక్కిరాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈకార్యక్రమం అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.

# పచ్చని చెట్లకు గొడ్డలి వేటు.. గొల్లగూడెంలో అర్ధరాత్రి చెట్ల నరికివేత

**13 ఏళ్ల నాటి చెట్లు కూల్చివేత.. సెక్రెటరీపై విచారణకు ఫిర్యాదు**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా మొక్కలు నాటాలని పిలుపునిస్తుండగా, తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో మాత్రం 13 ఏళ్ల క్రితం నాటి పచ్చని చెట్లకు గొడ్డలి వేటు పడింది. మండల అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సారథ్యంలో 13 సంవత్సరాల కిందట రోడ్ల పక్కన చెట్లు నాటారు. ఎంతో ప్రయాసపడి గ్రామ ప్రజలు వాటిని పెంచి పెద్ద చేశారు. గ్రామస్తులు చెట్ల నీడన సేద తీరడం, పెద్దలు కూర్చుని మాట్లాడుకోవడం, చక్కటి గాలి పీల్చుకోవడం జరుగుతోంది. కానీ సుమారు 10 రోజుల కిందట గ్రామంలో కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ జిలేల కవిత కలిసి రాత్రికి రాత్రే పెద్ద పెద్ద చెట్లను నరికివేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కనీసం గ్రామ ప్రజలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, సంప్రదించకుండానే చెట్లను నరికివేశారని వాపోతున్నారు. "ప్రభుత్వం చెట్లు నాటాలి, పెంచాలి అని చెబుతుంటే అధికారులే చెట్లు నరకడం ఏంటి? అది మాటలకే పరిమితమా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై ప్రశ్నించగా అధికారులు చేతులు దులుపుకున్నారని, కనీసం మండల అధికారికి కూడా సమాచారం ఇవ్వలేదని గ్రామస్తులు తెలిపారు. చెట్లను నరికిన వారిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ రేంజర్ ఉమా, ఎంపీడీవో శ్రీధర్ రాజుకు గ్రామస్తులు దరఖాస్తు ఇచ్చారు. వైరా మార్కెట్ మాజీ చైర్మన్ దొండేటి వీరారెడ్డి, కోడూరు రాము, 5వ వార్డు సభ్యులు టీ.వెంకటి, వెంకట కృష్ణారావు, డైరెక్టర్ ఐ.వెంకటేశ్వర్లు 2వ వార్డు సభ్యులు, అచ్చయ్య, 1వ వార్డు సభ్యురాలు రాజేశ్వరి తదితరులు కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు

## మంటలు ఆర్పబోయి వృద్ధుడు మృతి

- పొలంలో చెలరేగిన ప్రమాదం
- జన్నారం మండలం తిమ్మాపూర్‌లో విషాదం



**రాజముద్ర న్యూస్, మంచిర్యాల :** పొలంలో చెలరేగిన మంటలను ఆర్పే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు ఓ వృద్ధుడు సజీవదహనమయ్యాడు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రేగుంట పోచం (70) మంగళవారం తన పొలంలో మంటలను ఆర్పబోతూ ప్రమాదవశాత్తు వాటిలో చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు ప్రదీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.

## పాడి రైతు భరోసా చెక్కుల పంపిణీ



**రాజముద్ర న్యూస్, బెజ్జంకి:** బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన పుర్మ లచ్చిరెడ్డి,గుబిరే రాజయ్య లు కొన్ని రోజుల క్రితం మరణించగా వారికి కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ కరీంనగర్ డైయిరి వారి పాడి రైతు భరోసా చెక్కులను చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ (కరీంనగర్ డెయిరీ) బెజ్జంకి ప్రెసిడెంట్ ఎలిగే సతీష్ మాట్లాడుతూ పాడి రైతులు అకాల మరణంతో వారి కుటుంబాలు ఆర్థిక భరోసాను కోల్పోతున్నాయి తద్వారా వారి కుటుంబాలకు చేయూతను అందించేందుకు కరీంనగర్ డెయిరీ వారు పాడి రైతులు మరణిస్తే వారి కుటుంబాలకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించారు.ఇందులో భాగంగా బెజ్జంకి గ్రామానికి చెందిన పుర్మ లచ్చిరెడ్డి,గుబిరే రాజయ్య లు మరణించగా వారికి ఈరోజు 50,000 రూ. ల ఇన్సూరెన్స్ చెక్కులను వారి కుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ సుధాకర్,రూట్ సూపర్వైజర్ ధను,డెయిరీ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు
- 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యంపై గోడ ప్రతుల ఆవిష్కరణ
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నస్పూర్ కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు



**రాజముద్ర న్యూస్, మంచిర్యాల:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాలరావు అన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 5న జరగనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన గోడ ప్రతులను (పోస్టర్లను) ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఏ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, కాలుష్య నియంత్రణ మండలి ఏఈఈ వీరేశ్ లతో కలిసి ఆయన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సలహాదారు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ విచ్చలవిడి వాడకం వల్ల భూమి, నీరు, జీవ వ్యవస్థలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. నిత్యజీవితంలో సింగిల్ యూజ్ (ఒక్కసారి మాత్రమే వాడే) ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, అందుకు సంబంధించిన నియమాలను, ప్రత్యామ్నాయ మార్గాలను పాటించాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# పసుపు రంగు దుస్తుల్లో మెరిసిన తమన్నా

దక్షిణాది నుంచి బాలీవుడ్ వరకు తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ నటి తమన్నా భాటియా మరోసారి తన స్టైలిష్ లుక్‌తో అభిమానులను ఆకట్టుకుంది. ఇటీవల ఓ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె పసుపు రంగు మాక్సీ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. సాధారణతకు, హుందాతనానికి ప్రాధాన్యత ఇస్తూ ఆమె ఎంచుకున్న ఈ దుస్తులు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చనీయాంశమ య్యాయి. లేత పసుపు రంగులో రూపొందిన ఈ దుస్తులు వేసవి కాలానికి అనువుగా ఉండటమే కాకుండా, తమన్నా వ్యక్తిత్వానికి మరింత అందాన్ని చేకూర్చాయి. భుజాలపై సున్నితంగా అమర్చిన పట్టీలు, శరీరాకృతికి సరిపోయే విధంగా రూపొందించిన పైభాగం, కిందికి వెళ్లే కొద్దీ అలల మాదిరిగా కనిపించే పొరలు ఈ దుస్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నడుస్తున్న సమయంలో దుస్తులు అందించే సహజమైన కదలిక ఆమె రూపానికి మరింత హుందాతనాన్ని జోడించింది. తన లుక్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు తమన్నా సాదాసీదా శైలినే ఎంచుకుంది. అతిగా అలంకరణలకు దూరంగా ఉంటూ, సున్నితమైన మేకప్‌తో సహజమైన అందాన్ని ప్రతిబింబించింది. అలాగే సాధారణ హెయిర్ స్టైల్‌తో తన మొత్తం రూపాన్ని సమతుల్యంగా మలిచింది. ఆమె ధరించిన ఆభరణాలు కూడా అధిక ఆడంబరానికి దూరంగా ఉండి, క్లాసిక్ శైలిని ప్రతిబింబించాయి. నటనతో పాటు వ్యాపార రంగంలోనూ తమన్నా విజయవంతంగా ముందుకు సాగుతోంది. 'తమన్నా ఫైన్ జ్యువెలరీ' పేరుతో ఆమె ప్రారంభించిన ఆభరణాల వ్యాపారం క్రమంగా విస్తరిస్తోంది. ప్రత్యేక డిజైన్లతో రూపొందించిన వజ్రాభరణాలను వివిధ కార్యక్రమాల్లో ధరించడం ద్వారా ఆమె తన బ్రాండ్‌కు మరింత గుర్తింపును తీసుకువస్తోంది. ఒక నటిగా కాకుండా, మహిళా వ్యాపారవేత్తగా కూడా ప్రతిభను చాటుకుంటోంది. సినిమాల విషయానికి వస్తే, తమన్నా ప్రస్తుతం పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో బిజీగా ఉంది. విభిన్న కథాంశాలతో కూడిన చిత్రాలను ఎంపిక చేసుకుంటూ తన నటనా ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. వాణిజ్య చిత్రాలతో పాటు కొత్త తరహా పాత్రలను కూడా స్వీకరిస్తూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఫ్యాషన్, వ్యాపారం, నటన అనే మూడు రంగాల్లోనూ సమానంగా రాణిస్తూ తమన్నా తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంది. ప్రతి సందర్భంలోనూ తన అభిరుచి, ఆత్మవిశ్వాసం, హుందాతనాన్ని ప్రతిబింబిస్తూ ఆమె యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ఆమె తాజా చిత్రాలకు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తుండగా, ఆమె స్టైల్ మరియు వ్యక్తిత్వంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# 'మస్సా మస్సా' సందడి

## 'పెద్ది'పై అంచనాలు మరింత పెంచిన శక్తివంతమైన పాట!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, దర్శకుడు బుచ్చిబాబు సానా రూపొందించిన ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమైంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన 'మస్సా మస్సా' పూర్తి వీడియో పాట అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ పాట సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చనీయాంశమైంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చగా, అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. విశాల్ మిశ్రా ఆలపించిన ఈ పాటలో గ్రామీణ వాతావరణం, కుస్తీ పోటీలు, కఠిన సాధన, లక్ష్యసాధన కోసం కథానాయకుడు చేసే పోరాటాన్ని ప్రభావవంతంగా ఆవిష్కరించారు. ఈ పాటలో రామ్ చరణ్ చూపించిన శారీరక మార్పు, కుస్తీ కోసం చేసిన కఠోర శ్రమ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. శక్తివంతమైన హావభావాలు, గ్రామీణ యువకుడి రూపంలో కనిపించిన తీరు అభిమానుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. సాధారణ యువకుడు జీవితంలోని సవాళ్లను అధిగమించి తన లక్ష్యాన్ని చేరుకునే ప్రయాణాన్ని ఈ పాట ప్రతిబింబిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని కేవలం క్రీడా నేపథ్య కథగా కాకుండా భావోద్వేగాలు, ప్రేరణాత్మక అంశాలతో కూడిన చిత్రంగా తెరకెక్కించినట్లు ఇప్పటికే వెల్లడించారు. తాజాగా విడుదలైన ఈ పాట కూడా అదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. చిత్రంలో కథానాయకుడి పాత్ర ఎంత బలంగా ఉండబోతోందో ఈ పాట ద్వారా మరోసారి అర్థమవుతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. జూన్ 4న విడుదల కానున్న 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన 'మస్సా మస్సా' పాట మాత్రం చిత్రంపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది.



# మ్యాజికల్ మే అంటూ త్రిష పోస్ట్..

స్టార్ హీరోయిన్ త్రిష తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. తనకు ఎంతో ఇష్టమైన 'మ్యాజికల్ మే' నెల జ్ఞాపకాలను, ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. "40 ఏళ్ల వయసులో 25 ఏళ్ల అమ్మాయిలా కనిపించడం గొప్ప కాదు.. 20 ఏళ్ల వయసులో ఉన్న యువతులు 40 ఏళ్ల ప్రాయాన్ని చూసి భయపడకుండా, ఆ వయసు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసేలా చేయడమే నా లక్ష్యం" అనే వ్యాఖ్యను కూడా జత చేశారు. దీంతో అది చూసిన వారంతా విజయ్ సీఎం అవ్వడంతో మ్యాజికల్ మే అని క్యాప్షన్ పెట్టారని చర్చించుకుంటున్నారు. వీరి రిలేషన్‌పై ఈ పోస్ట్‌తో హింట్ ఇచ్చారని అంటున్నారు.



# బోయపాటి, వెంకటేష్ కాంబోలో కొత్త సినిమా!

దర్శకుడు బోయపాటి శ్రీను, వెంకటేష్‌తో కలిసి కొత్త సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'తులసి' సినిమా సూపర్ హిట్ అయింది. ప్రస్తుతం వెంకటేష్ త్రివిక్రమ్, అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమాలు చేస్తున్నారు. ఆ సినిమాలు పూర్తయిన తర్వాత బోయపాటితో సినిమాపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. బోయపాటి శ్రీను తన కెరీర్‌లో భారీ విజయాన్ని సాధించి, తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది.



# దీపికాకు జాన్వీ స్ట్రాంగ్ కౌంటర్?

సినిమా పరిశ్రమలో ప్రస్తుతం అత్యంత చర్చనీయమైన అంశాల్లో వర్క్ కల్చర్ ఒకటి. ముఖ్యంగా బాలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీల్లో పని గంటలు, షూటింగ్ విధానం, ఆర్టిస్టులపై ఉండే ఒత్తిడి వంటి అంశాలపై తరుచు చర్చ జరుగుతునే ఉంటుంది. అయితే, ఈ చర్చకు కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె. స్పిరిట్, కల్కి 2 వంటి భారీ ప్రాజెక్ట్‌ల నుంచి ఆమె తప్పుకున్నారనే వార్తలు వచ్చిన తర్వాత.. పని గంటల వివాదం ఇండస్ట్రీ మొత్తం చర్చనీయంగా మారుతుంది. దీపికా పదుకొణె రోజుకు పరిమిత గంటలే పని చేయాలనే నిబంధన పెట్టారని, షూటింగ్ షెడ్యూల్స్ విషయంలో కొన్ని అభిప్రాయ భేదాలు తలెత్తాయని అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో టాలీవుడ్ వర్క్ కల్చర్‌పై రకరకాల కథనాలు వెలువడ్డాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో రోజుకు 12 నుంచి 14 గంటల పాటు షూటింగ్‌లు జరుగుతాయని, ఆర్టిస్టులపై భారీ ఒత్తిడి ఉంటుందని కొందరు వ్యాఖ్యానించారు. అయితే, ఈ వివాదంపై తాజాగా బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ చేసిన వ్యాఖ్యలు కొత్త మలుపు తిప్పాయి. 'దేవర' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన జాన్వీ కపూర్, ప్రస్తుతం రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె టాలీవుడ్‌లో తనకు ఎదురైన అనుభవాలను పంచుకుంది. తెలుగు సినిమా సెట్స్‌లో సమయపాలనకు చాలా ప్రాధాన్యత ఇస్తారని, పనిగంటలను చాలా క్రమబద్ధంగా ప్లాన్ చేస్తారని ఆమె వెల్లడించింది. నటీనటులతో పాటు టెక్నీషియన్ల సంక్షేమాన్ని కూడా ఇక్కడ ఎంతో గౌరవిస్తారని పేర్కొంది. జాన్వీ మాటల్లో చెప్పాలంటే.. టాలీవుడ్‌లో లంచ్ బ్రేక్ అనేది కేవలం పేరుకే ఉండదట. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భోజనం చేసి, కాసేపు విశ్రాంతి తీసుకునేలా ప్రత్యేక సమయం కేటాయిస్తారట. ఆ తర్వాత మళ్లీ షూటింగ్‌లో పాల్గొనడం వల్ల పనితీరు మరింత మెరుగ్గా ఉంటుందని ఆమె అభిప్రాయపడింది. అంతేకాకుండా దేవర, పెద్ది సినిమాల షూటింగ్ సమయంలో తాను రోజుకు 9 గంటలకు మించి ఎప్పుడూ పని చేయలేదని స్పష్టం చేసింది.



# తాప్సీ అందాల హవా..

## సోషల్ మీడియాలో మళ్లీ సందడి

తెలుగు చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుని, అనంతరం హిందీ చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా ఎదిగిన తాప్సీ పన్ను మరోసారి వార్తల్లో నిలిచింది. అందం, అభినయం, విభిన్న పాత్రల ఎంపికతో ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్న ఈ నటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తన తాజా చిత్రాలతో ఆకట్టుకుంటోంది. 2010లో విడుదలైన 'ఝుమ్మంది నాదం' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన తాప్సీ తొలి సినిమాతోనే మంచి గుర్తింపు పొందింది. సహజమైన నటన, ఆకర్షణీయమైన వ్యక్తిత్వంతో యువతలో ప్రత్యేక అభిమాన వర్గాన్ని ఏర్పరుచుకుంది. ఆ తర్వాత 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'గుండెల్లో గోదారి', 'సాహసం', 'ఆనందో బ్రహ్మ' వంటి చిత్రాల్లో నటించి తన ప్రతిభను చాటుకుంది. తెలుగు చిత్రాల్లో వరుస అవకాశాలు వచ్చినప్పటికీ, తాప్సీ తన కెరీర్‌ను మరింత విస్తరించాలనే లక్ష్యంతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. అక్కడ కూడా తక్కువ కాలంలోనే తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించింది. వాణిజ్య చిత్రాలతో పాటు కథానాయిక ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంపిక చేసుకుంటూ నటిగా తన ప్రత్యేకతను నిరూపించుకుంది. 'పింక్', 'బేబీ', 'ది ఘాజీ అటాక్', 'నామ్ షబానా', 'ముల్క్', 'బద్లా', 'మిషన్ మంగళ్', 'తప్పడ్', 'సాండ్ కీ ఆంఖ్', 'హసీన్ దిల్‌రుబా', 'డుంకీ' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ముఖ్యంగా మహిళా ప్రధాన కథాంశాలతో రూపొందిన చిత్రాల్లో ఆమె నటనకు విశేష ఆదరణ లభించింది. ప్రస్తుతం కూడా తాప్సీ చేతిలో పలు భారీ చిత్రాలు ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు అగ్ర హీరోల సరసన నటిస్తూనే, మరోవైపు మహిళా కేంద్రిత కథలను ప్రోత్సహిస్తూ తన సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. సినిమాలతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ తాప్సీ చురుకుగా ఉంటుంది. షూటింగ్ విరామ సమయంలో విదేశీ పర్యటనలు చేస్తూ, అక్కడి అందమైన ప్రదేశాల్లో దిగిన చిత్రాలు, వీడియోలను అభిమానులతో పంచుకుంటోంది. ఆమె పంచుకునే ప్రతి ఫొటో నెట్టింట వైరల్‌గా మారుతోంది. ఇటీవల ఆమె పంచుకున్న తాజా చిత్రాలు కూడా అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సొగసైన దుస్తుల్లో స్టైలిష్‌గా కనిపించిన తాప్సీ, తన ప్రత్యేకమైన చిరునవ్వుతో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రాలపై అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తూ, ఆమె అందం రోజురోజుకీ మరింత పెరుగుతోందని వ్యాఖ్యానిస్తున్నారు. విభిన్న పాత్రలు, బలమైన కథల ఎంపిక, అద్భుతమైన నటనతో భారతీయ చిత్రసీమలో ప్రత్యేక గుర్తింపు పొందిన తాప్సీ పన్ను, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

Printed, Published and Owned by RAVU RAJITHA, Printed at KAKATHIYA PRINTERS, LN Colony, Uppal IDA, Uppal. Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, RNI NO : TELTEL/2024/86684, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com